www.suryaa.com cinema@suryaa.com

సినిమా ప్రత్యేక అనుబంధం

సూర్య చిత్ర

ENTERTAINMENT UNLIMITED

శుక్రవారం 8 జూలై 2022





# గర్జించే సింహాలు

# గర్జించే సింహాలు

టాలీవుడ్ సూపర్ సీనియర్ స్టార్ హీరోలలో మెగాస్టార్ చిరంజీవి మరియు నటసింహం నందమూరి బాలకృష్ణ బ్యాక్ టూ బ్యాక్ సినిమాలతో బిజీగా గడువుతున్నారు. అయితే ప్రస్తుతం వారు నటిస్తున్న 'గాడ్ ఫాదర్' బాలకృష్ణ 107 సినిమాలకు సంబంధించిన ఫస్ట్ లుక్స్ వచ్చిన తర్వాత.. ఇద్దరిలో ఎవరి లుక్ మరియు ఎవరి గెటప్ బాగుందంటూ పోలికలు మొదలయ్యాయి. రెండు సినిమాల పోస్టర్లకు లింక్ పెట్టి నెటిజన్లు సోషల్ మీడియాలో వైరల్ చేస్తున్నారు.

చిరంజీవి హీరోగా మోహన్ రాజా దర్శకత్వంలో తెరకెక్కుతున్న పొలిటికల్ యాక్షన్ థ్రిల్లర్ ''గాడ్ ఫాదర్''. మలయాళ బ్లాక్ బస్టర్ 'లూసిఫర్' చిత్రానికి రీమేక్ గా రూపొందిస్తున్న ఈ సినిమాలో బాలీవుడ్ స్టార్ హీరో సల్మాన్ ఖాన్ కీలక పాత్ర పోషిస్తున్నారు. కొణిదెల ప్రొడక్షన్స్ సమర్పణలో సూపర్ గుడ్ ఫిలిమ్స్ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. సోమవారం సాయంత్రం రిలీజ్ చేసిన మెగాస్టార్ ఫస్ట్ లుక్ పోస్టర్ కు విశేష స్పందన లభించింది. ఇందులో చిరు బ్లాక్ గ్లాసెస్ పెట్టుకొని స్టైల్ గా కుర్చీలో కూర్చొని ఉన్నారు. కాస్త వయసు మీద పడిన వ్యక్తిలా కనిపిస్తున్న చిరంజీవిలో రాజసం ఉట్టి పడుతోంది.ఇదిలా ఉంటే బాలయ్య హీరోగా గోపిచంద్ మలినేని దర్శకత్వంలో బాలయ్య 107 వర్కింగ్ టైటిల్ తో ఓ మాస్ యాక్షన్ మూవీ తెరకెక్కుతున్న సంగతి తెలిసిందే. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ సినిమాకు సంబంధించి బాలకృష్ణ ఫస్ట్ లుక్ మరియు టీజర్లను ఇప్పటికే ఆవిష్కరించారు. ఇందులో నటసింహం నల్ల కళ్ళద్దాలు పెట్టుకొని పంచె కట్టులో ఎంతో స్టైలిష్ గా కనిపించారు. ఈ లుక్ నందమూరి ఫ్యాన్స్ ను విపరీతంగా ఆకట్టుకుంది.

అయితే ఇప్పుడు బాలకృష్ణ 107 మూవీలో బాలయ్య కూర్చీలో కుర్చున్న లుక్ తో.. 'గాడ్ ఫాదర్' సినిమాలో చిరంజీవి లుక్ ని కంపేర్ చేస్తున్నారు. సీనియర్ హీరోలిద్దరూ వయసుకు తగ్గట్లుగా సరికొత్త గెటప్స్ లో అలరించారు. వీరిలో ఎవరి స్టైల్ బాగుందని పోల్స్ పెడుతున్నారు. ఇలాంటి లుక్ లో బెస్ట్ అని నందమూరి ఫ్యాన్స్ అంటుంటే.. మెగాస్టార్ తర్వాతే ఎవరైనా అని మెగా అభిమానులు అంటున్నారు.

నిజానికి బాలయ్య – చిరు ఇద్దరూ సాల్ట్ అండ్ పెప్పర్ లుక్స్ లో వావ్ అనిపించారు. ఇద్దరూ బ్లాక్ గ్లాసెస్ ధరించి కుర్చీలో రాజసంగా కూర్చున్నారు. రెండు లుక్స్ సిమిలర్ గా ఉన్నప్పటికీ దేనికదే ప్రత్యేకంగా నిలిచింది. ఇలాంటి పోలికలు మానేసి ఇరు వర్గాల ఫ్యాన్స్ వారి అభిమాన హీరోల గెటప్స్ ను ఆస్వాదించడం మంచిదని న్యూట్రల్స్ కామెంట్స్ చేస్తున్నారు.ఇక 'గాడ్ ఫాదర్' మరియు బాలకృష్ణ 107 సినిమాలు బాక్సాఫీస్ వద్ద పోటీ పడే అవకాశాలు ఉన్నాయని టాక్ వినిపిస్తోంది. ఇప్పటికే చిరంజీవి 153వ చిత్రాన్ని విజయదశమి కానుకగా రిలీజ్ చేయనున్నట్లు అధికారికంగా ప్రకటించారు. అయితే బాలకృష్ణ 107వ సినిమాని కూడా అదే సీజన్ లో తీసుకొచ్చే అవకాశం ఉందని అంటున్నారు.ఒకవేళ ఇదే జరిగితే బాక్సాఫీస్ వద్ద బిగ్గెస్ట్ క్లాష్ గ్యారెంటీ అని చెప్పాలి. గతంలో చిరంజీవి – బాలకృష్ణ తమ సినిమాలతో అనేక సార్లు పోటీపడ్డారు. చివరగా 'ఖైదీ నెం.150' – 'గౌతమి పుత్ర శాతకర్ణి' సినిమాలు ఒకరోజు గ్యాప్ లో ప్రేక్షకుల ముందుకు వచ్చాయి. మరి మరోసారి సీనియర్ హీరోలిద్దరూ దసరా పండక్కి బాక్సాఫీస్ బరిలో దిగుతారేమో చూడాలి. మెగాస్టార్ చిరంజీవి, నట సింహం బాలకృష్ణ మరోసారి బాక్సాఫీస్ దగ్గర పోటీపడబోతున్నారు. చిరంజీవి గాడ్ ఫాదర్ మూవీని దసరా బరిలో దిగడానికి రెడీ అవుతున్నారు. అదే రూట్లో బాలకృష్ణ కూడా విజయ దశమి బరిలో తాడో పేడో అంటూ బాక్సాఫీస్ బరిలో దిగుతున్నారు. ఇప్పటి వరకు 19 సార్లు బాక్సాఫీస్ దగ్గర పోటీపడ్డ వీళ్లిద్దరు మరోసారి సై అంటే సై అంటున్నారు. మెగాస్టార్ చిరంజీవి, నందమూరి బాలకృష్ణ తమ సినిమాలతో ఒకేసారి బాక్సాఫీస్ దగ్గర పోటీ పడితే పోరు మామూలుగా ఉండదరు. ఈ క్రమంలోనే వీరిద్దరు 2017 సంక్రాంతి కానుకగా తమ కెరీర్లోనే ప్రతిష్టాత్మక సినిమాలతో పోటీ పడ్డారు. చిరు 150వ సినిమా ఖైదీ నెంబర్ 150, ఇక బాలయ్య వందో సినిమా గౌతమీపుత్ర శాతకర్ణి సినిమా కూడా అదే సంక్రాంతికి రిలీజ్ అయ్యింది. ఈ రెండు సినిమాలు సూపర్ హిట్ అయ్యాయి.

ఇక ఇప్పుడు మరోసారి ఈ ఇద్దరు స్టార్ హీరోలు తమ సినిమాలతో బాక్సాఫీస్ దగ్గర పోటీకి రెడీ అవుతున్నారు. బాలయ్య గోపీచంద్ మలినేని దర్శకత్వంలో ఓ సినిమా చేస్తున్నారు.

శృతిహాసన్ హీరోయిన్ గా నటిస్తున్న ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్లో తెరకెక్కుతున్న ఈ సినిమాను సెప్టెంబర్ ఆఖరి వారంలో రిలీజ్ చేయాలని అనుకుంటున్నారు. ఇక అదే టైంలో మోహన్ రాజా దర్శకత్వంలో చిరు నటించిన గాడ్ ఫాదర్ సినిమా రిలీజ్ చేయాలని అనుకుంటున్నారు. సెప్టెంబర్ 28న బాలయ్య చిత్రం, 30న చిరంజీవి గాడ్ ఫాదర్ సినిమా థియేటర్లలోకి వచ్చేలా ప్లాన్ చేస్తున్నారు. బాలయ్య అయితే ముహూర్తం తీసి మరీ, శుక్రవారం కాకపోయినా 28వ తేదీని ఫిక్స్ చేసినట్టు తెలుస్తోంది. సో బాలయ్య సినిమా డేట్ మార్చరు.

ఇక తగ్గితే చిరంజీవి మాత్రమే వెనక్కు తగ్గాలి. అసలే థియేట్రికల్ వ్యవస్థ అంతంత మాత్రంగా ఉంది. ఈ టైంలో ఇద్దరు హీరోలు తమ సినిమాలతో పోటీ పడితే మార్కెట్ ను నాశనం అవుతుంది.. బయ్యర్లు కూడా దెబ్బతింటారు. మరి ఈ పోటీ ఎలా ఉంటుందో ? చూడాలి.

టాలీవుడ్లో పెద్ద పండగలప్పుడు మాత్రం బడా హీరోల సినిమాలు పోటీ పడాల్సిందే. సంక్రాంతి ,దసరా లాంటి బిగ్ ఫెస్టివల్స్2కు బడా స్టార్ హీరోల సినిమాలు బాక్సాఫీస్ వద్ద రంకెలేయాల్సిందే.అయితే బాక్సాఫీస్ దగ్గర ఎంత మది హీరోలు పోటీ పడినా కానీ, చిరంజీవి బాలకృష్ణ బరిలో ఉంటే ఆ కిక్కే వేరప్ప. టాకీస్ల దగ్గర సందడి, అభిమానుల హడావుడి, ఎవరు హిట్ కొట్టారు లాంటి ఎవరు బొక్క బోర్లా పడ్డారు లాంటి టాక్ తో అదో రకమైన హడావుడి ఉంటుంది. టాలీవుడ్లో పెద్ద పండగలప్పుడు మాత్రం బడా హీరోల సినిమాలు





పోటీ పడాల్సిందే. సంక్రాంతి ,దసరా లాంటి బిగ్ ఫెస్టివల్స్2కు బడా స్టార్ హీరోల సినిమాలు బాక్సాఫీస్ వద్ద రంకెలేయాల్సిందే.అయితే బాక్సాఫీస్ దగ్గర ఎంత మది హీరోలు పోటీ పడినా కానీ, చిరంజీవి బాలకృష్ణ బరిలో ఉంటే ఆ కిక్కే వేరప్ప. టాకీస్ల దగ్గర సందడి, అభిమానుల హడావుడి, ఎవరు హిట్ కొట్టారు లాంటి ఎవరు బొక్క బోర్లా పడ్డారు లాంటి టాక్ తో అదో రకమైన హడావుడి ఉంటుంది.

జననీ జన్మభూమి – ఛాలెంజ్

మెగాస్టార్ చిరంజీవి, నందమూరి నట సింహా బాలకృష్ణ తొలిసారి 1984లో 27 జూలై 1984లో జననీ జన్మభూమి సినిమాతో బాలయ్య పోటీలో నిలిస్తే.. చిరంజీవి రెండు వారాల గ్యాప్‌తో 9 ఆగష్టు చాలెంజ్ మూవీతో పలకరించారు. తొలిసారి బాక్సాఫీస్ దగ్గర పోటీ పడ్డ చిరు, బాలయ్య సినిమాల్లో జననీ జన్మభూమి ఫ్లాప్‌గా నిలిస్తే.. చిరంజీవి.. చాలెంజ్ మూవీతో హిట్ అందుకున్నారు.

మంగమ్మ గారి మనవడు – ఇంటి గుట్టు

బాలకృష్ణ, చిరంజీవి రెండో సారి 1984లోనే పోటీ పడ్డారు. ఆ యేడాది 7 సెప్టెంబర్ 1984లో బాలయ్య.. కోడి రామకృష్ణ దర్శకత్వంలో తెరకెక్కిన మంగమ్మ గారి మనవడు సినిమాతో పోటీపడితే.. చిరంజీవి.. బాపయ్య దర్శకత్వంలో తెరకెక్కిన ఇంటి గుట్టు మూవీతో ఒక వారం గ్యాప్లో 14 సెప్టెంబర్ 1984లో బరిలో దిగారు. ఈ పోటీలో చిరంజీవి ఇంటిగుట్టు యావరేజ్గా నిలిస్తే.. బాలయ్య మంగమ్మ గారి మనవడు సినిమా బ్లాక్ బస్టర్గా నిలిచింది. ఈ సారి పోటీలో చిరుపై బాలయ్య పైచేయి సాధించాడు.

అగ్నిగుండం – శ్రీ మద్విరాట్ వీర్రబహ్మేంద్ర స్వామి చరిత్ర

1984లో మూడోసారి చిరంజీవి, బాలకృష్ణ బాక్సాఫీస్ దగ్గర సై అన్నారు. ఆ సారి చిరంజీవి క్రాంతి కుమార్ దర్శకత్వంలో 1984 నవంబర్ 23న అగ్ని గుండం సినిమాతో పలకరించారు. ఈ మూవీకి ఒక వారం గ్యాప్లో 1984 నవంబర్ 23న బాలకృష్ణ, తన తండ్రి ఎన్టీఆర్తో కలిసిన నటించిన శ్రీ మద్విరాట్ వీర్రబహ్మేంద్ర స్వామి చరిత్రతో పలరించారు. ఈ పోటీలో చిరు.. అగ్నిగుండం ఫ్లాప్గా నిలిస్తే.. శ్రీ మద్విరాట్ వీర్రబహ్మేంద్ర స్వామి చరిత్ర బ్లాక్ బస్టర్గా నిలిచింది. ఈ పోటీలో చిరుపై మరోసారి బాలకృష్ణ గెలిచారు.

. కథానాయకుడు – రుస్తుం 1984లో నాల్గోసారి బాక్సాఫీస్ బరిలో సై అంటే సై అన్నారు బాలకృష్ణ, చిరంజీవి. ఈ సారి నందమూరి బాలకృష్ణ.. సురేష్ ప్రొడక్షన్స్లో కే.మురళీ మోహన్ రావు దర్శకత్వంలో కథానాయకుడు మూవీతో

# ది టుమారో వార్

విడుదల తేదీ : జూలై 02,2021
నటీనటులు : క్రిస్ ప్రాట్, వైవోన్నే స్ట్రాహోవ్స్కి, జె. కె. సిమన్స్, బెట్టీ గిల్పిన్, సామ్ రిచర్డ్సన్, ఎడ్విన్ హాడ్జ్, జాస్మిన్ మాథ్యూస్, ర్యాన్ కీరా ఆర్మ్స్ట్రాంగ్, కీత్ పవర్స్ తదితరులు
దర్శకుడు : క్రిస్ మెక్కే
నిర్మాతలు : డేవిడ్ ఎల్లిసన్, డానా గోల్డ్బెర్గ్, డాన్ గ్రాంజెర్, జూల్స్ డాలీ, డేవిడ్ ఎస్. గోయెర్, ఆడమ్ కోల్బ్రెన్నర్
సంగీతం : లోర్న్ బాల్ఫే
సినిమాటోగ్రఫీ : లారీ ఫాంగ్
ఎడిటింగ్ : రోజర్ బార్టన్, గారెట్ ఎల్కిన్స్
క్రిస్ ప్రాట్, వైవోన్ స్ట్రాహూవ్స్కి ప్రధాన పాత్రలో నటించిన ది టుమారో వార్ సిరీస్ అమెజాన్ ప్రైమ్‌లో స్ట్రీమింగ్ అయింది. ఈ సిరీస్ చూడటానికి ఎంతో ఆసక్తిగా ఎదురు చూశారు సినిమా లవర్స్. పైగా దీనిని తెలుగు, తమిళ భాషలలో కూడా అనువదించారు. మరి ఈ యాక్షన్ సైన్స్ ఫిక్షన్ చిత్రం ప్రేక్షకులను ఎంతగా ఆకట్టుకుందో సమీక్షలోకి వెళ్లి తెలుసుకుందాం.



**కథ:**
2051లో గ్రహాంతర వాసులకు.. జీవరాశులకు మధ్య జరిగే ప్రపంచ యుద్ధం నేపథ్యంలో ఈ కథ సాగుతుంది. డాన్ ఫారెస్టర్ (క్రిస్ ప్రాట్) భవిష్యత్ యుద్ధంలో పోరాడటానికి సన్నద్ధం అవడం, అయితే అతను నిర్దేశించిన మిషన్ కోసం చివరకు అతని పర్సనల్ లైఫ్ నే వదులుకోవాల్సి రావడంతో ఈ కథలో సంఘర్షణ మొదలైంది. ఇంతకీ ఈ భవిష్యత్తు యుద్ధ పోరాటం కోసం అతను త్యాగం చేసింది ఏమిటి? అసలు భవిష్యత్తు యుద్ధం తాలూకు అవసరాలు ఏమిటి ? ఇలాంటి ప్రశ్నలకు సమాధానాలు తెలియాలంటే సినిమా చూడాల్సిందే.

**ప్లస్ పాయింట్స్ :**
ది టుమారో వార్ అతిపెద్ద ప్లస్ పాయింట్ విజువల్సే. ముఖ్యంగా యాక్షన్ బ్లాక్ లను ఎలివేట్ చేయడానికి అద్భుతమైన విఎఫెక్స్ మరియు క్వాలిటీ సీజిఐను విస్తృతంగా ఉపయోగించడంతో ఈ సినిమా విజువల్ వండర్ గా తెరకెక్కింది. అలాగే టెక్నికల్ సాంకేతికతో సృష్టించిన గ్రాఫిక్స్ యొక్క నాణ్యత కూడా చాల బాగుంది. ఈ సినిమా నేపథ్య వాతావరణం కూడా దృశ్యపరంగా ఈ సినిమాకి మరింత ప్లస్ అయింది.
నటీనటుల విషయానికి వస్తే.. క్రిస్ ప్రాట్, వైవోన్ స్ట్రాహూవ్స్కి మరియు సామ్ రిచర్డ్సన్ తమ అద్భుతమైన ప్రదర్శనలతో ఈ సినిమాని మరో స్థాయికి తీసుకువెళ్లారు. వారు అతి సంక్లిష్టమైన పాత్రలలో తమదైన శైలి నటనతో ఆ పాత్రలకు బలాన్ని చేకూర్చారు. ఇక సినిమాలో యాక్షన్ కూడా అదిరిపోయింది.

**మైనస్ పాయింట్స్ :**
యుద్ధ వాతావరణంలో వచ్చే సీన్స్ అలాగే కొన్ని విజువల్ సీన్స్ భారీ స్థాయిలో ప్రదర్శించినప్పటికీ, కథ చెప్పే ముఖ్య అంశాలు మరీ పేలవంగా ఉన్నాయి. అలాగే స్క్రీన్ ప్లే కూడా బలంగా లేదు. కథానాయకుడికి మరియు అతని కుమార్తెకు సంబంధించిన ట్రాక్ ను ఇంకా భావోద్వేగంగా ఎలివేట్ చేసి ఉండాల్సింది. ఆ కోణంలో గాని తీసి ఉండి ఉంటే ఆ ట్రాక్ ఇంకా ఇంట్రెస్ట్ గా ఉండేది.
అలాగే టైమ్ ట్రావెల్ మరియు టెలిపోర్టేషన్ థీరీలు కోర్ ప్లాట్లోకి చొప్పించబడిన విధానం కూడా మరీ ఫోర్స్ గా ఉన్నాయి. స్క్రీన్ ప్లే మరియు పాత్రల తాలూకు ఆర్క్ కొంచెం క్లిష్టంగా ఉండటం కూడా సినిమాకి పెద్ద మైనస్ పాయింట్. స్థానిక ప్రేక్షకులలో ఒక వర్గం ప్రేక్షకులకు ఈ చిత్రంలో సాంకేతికతతో సాగే సీన్స్ ఆకట్టుకోవచ్చు. కానీ గ్రహాంతర దండయాత్ర థ్రెడ్ కూడా మరీ బలవంతంగా ఇరికించినట్టు ఉంది. ఆ విషయంలో ఈ సినిమా బాగా నిరాశ పరిచింది.

**సాంకేతిక విభాగం :**
మంచి ఎమోషనల్ థ్రెడ్ తో తెరకెక్కిన ఈ చిత్రం కొన్ని అంశాలలో ఆకట్టుకున్నా.. ఇంకా బెటర్ గా ఉండి ఉంటే బాగుండేది. అయితే రైటింగ్ పరంగా కొంతవరకు బాగానే ఉంది. విఎఫెక్స్ మరియు సీజిఐ వర్క్ చాలా బాగుంది. దాంతో మరో కొత్త ప్రపంచపు అనుభవాన్ని ఈ సినిమా మనకు అందిస్తోంది. ఎడిటింగ్ పర్వాలేదు. నేపథ్య సంగీతం క్వాలిటీ బాగుంది.

ఎలా ఉంది?
గ్రహాంతర వాసులకు.. జీవరాశులకు మధ్య జరిగే ప్రపంచ యుద్ధం నేపథ్యంలో వచ్చిన ఈ యాక్షన్ సైన్స్ ఫిక్షన్ థ్రిల్లర్ కొన్ని అంశాల్లో బాగుంది. అయితే కరెక్ట్ గా ఎలివేట్ కానీ సబ్ ప్లాట్ ల కారణంగా ఈ సినిమా రిజల్ట్ తేడా కొట్టింది. అయినప్పటికీ విజువల్ బ్యూటీ, అలాగే ప్రధాన తారాగణం కనబర్చిన ప్రదర్శనలు ఈ చిత్రానికి అతి పెద్ద ప్లస్ పాయింట్స్ గా నిలిచాయి. యాక్షన్ సైన్స్ ఫిక్షన్ థ్రిల్లర్స్ ఇష్టపడే ప్రేక్షకులకు ఈ సినిమా బాగానే ఆకట్టుకుంటుంది.





# రోమాంటిక్ కామెడీ బేఫిక్రే (కేర్ ఫ్రీ)

తారాగణం : రణవీర్ సింగ్, వాణీ కపూర్, అర్మాన్ రాల్హాన్, ఆకాష్ ఖురానా, ఆయేషా రజా జూలీ ఆర్డాన్ తదితరులు
కథ– స్క్రీన్ ప్లే : ఆదిత్యా చోప్రా, మాటలు : శరత్ కటారియా, సంగీతం : విశాల్– శేఖర్, ఛాయాగ్రహణం : కనామే ఒనోయమా
బ్యానర్ : యశ్ రాజ్ ఫిలిమ్స్,
విడుదల : 9 డిసెంబర్, 2016

సెంటిమెంటల్ సినిమాల ఆదిత్యా చోప్రా స్వయంగా రోమాంటిక్ కామెడీకి దర్శకత్వం వహిస్తూ బేఫిక్రే (కేర్ ఫ్రీ) తీసినప్పుడు ఇది కాలేజీ యూత్ ని కిర్రెక్కించేలా తయారయ్యింది. యూత్ నాడిని పట్టుకుని ఎక్కడా దేనికీ హద్దుల్లేని, పరిమితుల్లేని ఆల్ ఫ్రీ– కేర్ ఫ్రీ లవ్ ని కలర్ఫుల్ గా తెరాయమానం చేశాడు. హీరో రణవీర్ సింగ్, హీరోయిన్ వాణీ కపూర్ లు ఈ రోమెడీ (రోమాంటిక్ కామెడీ) ని హాట్ హాట్ గా రగిలించి క్యారక్టర్స్ ని పండించి, నవ్వించి, కవ్విస్తూ కొలిక్కి తెచ్చిన విధం ఎట్టిదంటే....

కథ ...ఢిల్లీ కరోల్ బాగ్ కుర్రాడు ధరమ్ పని వెతుక్కుంటూ పారిస్ చేరతాడు. తనకి తెలిసిన విద్య కామెడీ షోలు చేయడమే. ఒక నైట్ క్లబ్లో ఏకపాత్రాభినయాలు చేస్తూ నవ్విస్తూంటాడు. అక్కడే షైరా (వాణీ కపూర్) పరిచయమై చెట్టపట్టా లేసుకుంటారు. ఆమె తల్లిదండ్రుల్ని వదిలి పెట్టి అతడితో సహజీవనం చేయడం మొదలెడుతుంది. ఇద్దరికీ పెద్దగా ప్రేమలంటూ పట్టింపుల్లేవు. ఆ సహజీవనంలో ఓ రోజు తేడా వస్తుంది. ఆమె వెళ్ళిపోతుంది. వెళ్ళిపోయాక ఫ్రెండ్స్ గా కలిసివుందామనుకుంటారు. అసలు ముందు ఫ్రెండ్ షిప్ చేయకుండా కలవడం వల్లే అది ఉత్త మోహానికి దారి తీసిందనీ, అదే ముందు ఫ్రెండ్ షిప్ చేసి వుంటే ప్రేమ పుట్టి వుండేదనీ గుర్తిస్తారు. ఇప్పుడు తమ రిలేషన్ షిప్ ని మర్చిపోయి ఫ్రెండ్స్ గా వుంటున్నప్పుడు ఒక ఇన్వెస్ట్ మెంట్ బ్యాంకర్ (అర్మాన్ రాల్హాన్) కి ఆమె కనెక్ట్ అవుతుంది. క్రిస్టీన్ (జూలీ ఆర్డాన్) అనే ఫ్రెంచ్ అమ్మాయికి ధరమ్ కనెక్ట్ అవుతాడు. బ్యాంకర్ తనకి ప్రేమిస్తూ కూర్చునే టైం లేదనీ, పెళ్ళి చేసుకుందామనీ తొందర పెడతాడు. ఆమె ధరమ్ సలహా అడుగుతుంది. చేసుకొమ్మంటాడు. ఆమె పెళ్ళి చేసుకుంటూంటే, పోటీ పడి తనూ క్రిస్టీన్ ని పెళ్లి చేసుకోబోతాడు– ఈ పెళ్ళిళ్ళు అయ్యాయా, ఏం చేసుకున్నారు, ఏం తెలుసుకున్నారు, ఎలా ముగించుకున్నారు.... అనేది మిగతా కథ.

ఎలావుంది కథ... నస పెట్టకుండా సాఫీగా వుంది. నేటి తరాన్ని టార్గెట్ చేస్తూ వాళ్ళ టేస్టులకి పట్టం గడుతూ వుంది. మనస్సుని కాదనుకుని ఎంతైనా స్వేచ్ఛాయుత జీవితాలు గడుపుకోవచ్చు, ఒకనాటికి ఆ మనస్సుకి చెప్పుకోవాల్సి వస్తుందన్న సున్నితమైన థీమ్ తో వుంది. ఇందులో తెలుగు యూత్ సినిమాల్లో లాగా హాస్యాస్పదంగా పెద్ద పాత్రల చాదస్తాలు, జోక్యాలు, ఏడ్పులూ, క్లాసులు పీకి ప్రేమికుల మధ్య సమస్య పరిష్కరించడాలూ వంటి నాన్ సెన్స్ లేకుండా చాలా రిలీఫ్ నిచ్చేలా వుంది. హీరోయిన్ కి పేరెంట్స్ వున్నా, తండ్రి ఒకసారి మన చేతుల్లో వీళ్ళు పెరగరు, వీళ్ళ చేతుల్లో మనం పెరగాలని విజ్ఞతతో అనేసి వూరుకుంటే, చివర్లో డైలెమాలో పడ్డ హీరోయిన్ తో తల్లి చెప్పే ఒక మంచి మాటని కూడా తలకిందులు చేసేస్తూ, హీరోతో కలిసి నిర్ణయం తీసుకుంటుంది హీరోయిన్. ఫలితంగా ఫ్రెంచి చర్చిలో రెండు పెళ్ళిళ్ళ గలాభా, గందరగోళం, పెద్ద కిష్కింధ కాండా జరిగి– ఒక కామిక్ స్ట్రోక్ తో ముగుస్తుంది. ఎత్తుకున్న జానర్ కి న్యాయం చేస్తూ, ఎక్కడా బరువెక్కించని పూర్తి స్థాయి సరదా రోమాంటిక్ కామెడీ ఇది.

ఎవరెలా చేశారు.

క్యారక్టర్ ఒక్కోసారి చాలా పెద్ద పని చేసి పెడుతుంది. రొటీన్ గా వుండే కమర్షియల్ సినిమా క్యారక్టర్లు కేవలం ప్రేమల్లో పోకిరీ తనాలూ, హీరోయిన్ని ఏడ్పించి లొంగ దీసుకోవడాలూ మొక్కుబడిగా చేసుకు పోతూంటాయి. రణవీర్







సింగ్ పాత్ర ఇక్కడ చాలా పెద్ద పని చేసి పెట్టింది. చాలా ఇంటరెస్ట్ పుట్టిస్తుంది. అతడి ముఖాన్ని, చేష్టల్ని మర్చిపోలేకుండా చేసి పెట్టింది. ఇంకా పద్నాల్గేళ్ళు నిండని లేత కుర్రాడు చూపులు ఎలా చూస్తాడో, మూతి విరుపులు ఎలా ప్రదర్శిస్తాడో, ఎలాటి చేష్టలు పోతాడో, అలిగితే ఎలా వుంటాడో, సరీగ్గా వీటిని ప్రెజెంట్ చేస్తూ కేర్ ఫ్రీగా దున్నుకుంటూ పోయాడు రణవీర్. చిన్న కుర్రాడిలా పెట్టే అతడి మూతిని, చూపుల్నీ అస్సలు మర్చిపోలేం. మనస్తత్వం కూడా అలాటిదే. ఈ క్షణం అలిగితే మరుక్షణం నవ్వేస్తాడు. మనసులో ఏదీ దాచుకోడు. ప్రేమంటే పెద్దగా తెలీదు. పెళ్ళంటే కూడా తెలీకుండా పోటీకోసం పెళ్ళికి సిద్ధపడతాడు. ఈ రకం క్యారక్ట రైజేషన్ ఈ రోమాంటిక్ కామెడీని చాలా కలర్ఫుల్ గా మార్చేసింది.

హీరోయిన్ వాణీ కపూర్ కూడా అతడికేం తీసిపోని తెగువతో నటించేసింది. హీరో కే మాత్రం తీసిపోని, తగ్గని, స్వతంత్రతా కోల్పోని తత్వాన్ని కొట్టొచ్చినట్టూ గ్లోరిఫై చేసింది. ఈమె పేరెంట్స్ పాత్రల్లో ఆకాష్ ఖురానా, ఆయేషా రజాలవి చాలా అదుపులో వుండే పొదుపైన పాత్రలు. ఈ రొమాన్స్ కి దీటుగా పారిస్ నగరాన్ని పగలూ రాత్రి వైభవంగా చూపించారు. ఈ హాట్ రోమాన్స్ కి పోటీ పడే బీట్స్ తో పాటలూ వున్నాయి. టెక్నికల్ గా అంతర్జాతీయ స్థాయిలో వుంది. విశఎంఖల శఎంగారం అక్కడక్కడా వుంది. కానీ ఒక్క బూతు మాటా లేదు. డబల్ మీనింగులతో కామెడీ చేయడాలు లేదు. డైలాగుల్లో వాడిన భాష కూడా అర్బన్ యూత్ వాడే పదాలతో వుంది.

చివరికేమిటి మేం యూత్ కి ఫలానా ఈ మెసేజ్ తో సినిమా తీశామని పాత స్టయిల్లో పబ్లిసిటీ చేసుకోవడాలు చూస్తూంటాం. యూత్ కి మెసేజ్ ఇచ్చేదేమిటి? వాళ్ళు దేశాలు దాటిపోతున్నారు. సినిమా ఫీల్డు దాటకుండా కూర్చుని మెసేజి లివ్వడమేమిటి? ఆదిత్యా చోప్రా కేవలం అనుభవాలు చూపించి వదిలేశాడు. అనుభవాల్లోంచి యూత్ వాళ్ళే నేర్చుకుంటారు. కావాల్సిందల్లా అచ్చు గుద్దినట్టు వాళ్ళ జీవితాల్ని, అనుభవాల్నీ చూపించడం. పెద్దగా విషయం లేకుండానే విషయమున్నట్టు తోచే ఈ రోమాంటిక్ కామెడీ బాలీవుడ్ వేసిన ఒక ముందడుగు. 1995 లో దిల్ వాలే దుల్హనియా లేజాయేంగే కి దర్శకత్వం వహించిన ఆదిత్యా చోప్రా, ఇంకో రెండే సినిమాలకి దర్శకత్వం వహించి, నిర్మాతగా 40 సినిమాలు నిర్మించి, ఇప్పుడు ఈ యూత్ ఫుల్ రోమాంటిక్ కామెడీకి రచన– దర్శకత్వమూ వహిస్తూ అత్యంత ట్రెండీ చిత్రీకరణ జరపడం గొప్ప విషయమే.

# రాకెట్రీ: ది నంబి ఎఫెక్ట్

ఆ పరంపరలో వచ్చిన మరో జీవిత కథే.. రాకెట్రీ. ప్రఖ్యాత ఇస్రో శాస్త్రవేత్త, గూఢచర్యం ఆరోపణల్ని ఎదుర్కొని నిరపరాధిగా బయటపడ్డ నంబి నారాయణన్ జీవిత కథే ఈ చిత్రం. జేమ్స్ బాండ్ని కూడా తలదన్నేలా ఉంటుంది నంబి నారాయణన్ జీవితం. రాకెట్ సైన్స్ కోసం ఆయన చేసిన కృషి.. మన దేశం కోసం చేసిన త్యాగాలు స్ఫూర్తిదాయకం. పద్మభూషణ్ పురస్కార గ్రహీత అయిన ఆయన జీవితంలో మలుపులు సినిమాల్లోని ట్విస్టుల్ని తలదన్నేలా ఉంటాయి. మరి సినిమాగా అవి ప్రేక్షకులపై ఏ మేరకు ప్రభావం చూపిస్తాయి? నంబి నారాయణన్గా నటించడంతోపాటు తొలిసారి ఈ సినిమా కోసం మెగాఫోన్ పట్టిన మాధవన్ పని తీరు ఎలా ఉంది? తదితర విషయాలు తెలుసుకునే ముందు కథేమిటో చూద్దాం.

చిత్రం: రాకెట్రీ: ది నంబి ఎఫెక్ట్; నటీనటులు: ఆర్.మాధవన్, సిమ్రన్, రజిత్ కపూర్, రవి రాఘవేంద్ర, మిషా ఘోషల్, సూర్య, షారుఖ్ ఖాన్, తదితరులు; సంగీతం: శ్యామ్ సి.ఎస్; సినిమాటోగ్రఫీ: సిర్షా రేయ్; ఎడిటింగ్: బిజిత్ బాలా; నిర్మాతలు: సరితా మాధవన్, మాధవన్, వర్ఘీస్ మూలన్, విజయ్ మూలన్; నిర్మాణ సంస్థలు: ట్రై కలర్ ఫిల్మ్స్, వర్ఘీస్ మూలన్ పిక్చర్స్; రచన, దర్శకత్వం: ఆర్.మాధవన్; విడుదల తేదీ: 1-07-2022

బయోపిక్ల కాలం నడుస్తోందిప్పుడు. క్రీడాకారులు, రాజకీయ నేతలు మొదలుకొని వ్యాపారవేత్తలు, మేధావులు, నటుల వరకూ సమాజంపై ప్రభావం చూపించిన ఎంతోమంది ప్రముఖుల జీవిత కథలు సినిమాలుగా తెరకెక్కుతున్నాయి. ఆ పరంపరలో వచ్చిన మరో జీవిత కథే.. రాకెట్రీ. ప్రఖ్యాత ఇస్రో శాస్త్రవేత్త, గూఢచర్యం ఆరోపణల్ని ఎదుర్కొని నిరపరాధిగా బయటపడ్డ నంబి నారాయణన్ జీవిత కథే ఈ చిత్రం. జేమ్స్ బాండ్ని కూడా తలదన్నేలా ఉంటుంది నంబి నారాయణన్ జీవితం. రాకెట్ సైన్స్ కోసం ఆయన చేసిన కృషి.. మన దేశం కోసం చేసిన త్యాగాలు స్ఫూర్తిదాయకం. పద్మభూషణ్ పురస్కార గ్రహీత అయిన ఆయన జీవితంలో మలుపులు సినిమాల్లోని ట్విస్టుల్ని తలదన్నేలా ఉంటాయి. మరి సినిమాగా అవి ప్రేక్షకులపై ఏ మేరకు ప్రభావం చూపిస్తాయి? నంబి నారాయణన్గా నటించడంతోపాటు తొలిసారి ఈ సినిమా కోసం మెగాఫోన్ పట్టిన మాధవన్ పని తీరు ఎలా ఉంది? తదితర విషయాలు తెలుసుకునే ముందు కథేమిటో చూద్దాం.

కథేంటంటే:

నంబి నారాయణన్ అరెస్ట్ కావడంతో కథ మొదలవుతుంది. ఆ తర్వాత కథానాయకుడు సూర్య ఆయనని ఓ టీవీ స్టూడియోలో ఇంటర్వ్యూ చేయడంతో జీవితంలో పలు పార్శ్వాల్ని తెరపైకి తీసుకొచ్చారు. అమెరికాలోని ప్రఖ్యాత ప్రిన్స్టన్ విశ్వవిద్యాలయంలో నంబి నారాయణన్ చదువుకున్న రోజులు మొదలుకొని.. ఆరోపణల నుంచి విముక్తి కావడం వరకు ఈ కథ సాగుతుంది.

ఎలా ఉందంటే:

నంబి నారాయణన్ జీవితంలోనే ఓ సినిమా ఉంది. ఆయనే ఓ పెద్ద జేమ్స్బాండ్లా అనిపిస్తారు. దాంతో కథ పరంగా, డ్రామా పరంగా ప్రత్యేకంగా కసరత్తులు చేయాల్సిన అవసరం మాధవన్కి రాలేదు. అంతరిక్ష పరిశోధనలో భారతదేశం సత్తా చాటేందుకు నంబి నారాయణన్ చేసిన కృషి ఎలాంటిదో ప్రథమార్ధంలో చూపించి, ద్వితీయార్ధంలో ఆయన ఎదుర్కొన్న ఆరోపణలు, తద్వారా భావోద్వేగాల్ని పండించే ప్రయత్నం చేశారు. సగటు ప్రేక్షకుడు ద్వితీయార్ధంతో ఎక్కువ కనెక్ట్ కావొచ్చు. ప్రథమార్ధంలో అంతరిక్ష పరిశోధన దిశగా మన దేశం వేసిన తొలి అడుగుల్ని, ఎదురైన అడ్డంకుల్ని ఆసక్తికరంగా చూపించే ప్రయత్నం చేశారు. అవి ఆసక్తికరమే కాదు, నేటి తరానికి అవసరం కూడా. సాలిడ్ ఇంజిన్, లిక్విడ్ ఫ్యూయల్ ఇంజిన్, క్రయోజనిక్ ఇంజిన్.. ఇలా రాకెట్ సైన్స్ గురించి పలు విషయాల్ని స్పృశించారు. సామాన్య ప్రేక్షకుడు అంతగా కనెక్ట్ కాని అంశాలవి. కానీ రాకెట్ సైన్స్తోనే ముడిపడిన నంబి నారాయణన్ జీవితాన్ని ఆ అంశాలు స్పృశించకుండా తెరపైకి తీసుకురావడం కష్టం. స్వతహాగా ఇంజినీరింగ్ చదివిన మాధవన్ ఆ సాంకేతిక విషయాల్నింటినీ పక్కాగా తెలుసుకుని తెరపైకి తీసుకొచ్చే ప్రయత్నం చేశారు. విక్రమ్ సారాబాయ్, సతీష్ ధావన్ వంటి శాస్త్రవేత్తలతో సన్నిహితంగా మెలుగుతూ, అంతరిక్ష పరిశోధనకి అవసరమైన శాస్త్ర సాంకేతికతను నంబి నారాయణన్ ఎలా సంపాదించారో ఇందులో ఆసక్తికరంగా చూపించారు. వికాస్ ఇంజిన్ కోసం ఆయన పడిన శ్రమని, దాన్ని పరీక్షించిన విధానం నేపథ్యంలో వచ్చే సన్నివేశాలు ప్రేక్షకులతో చప్పట్లు కొట్టిస్తాయి. తగినంత డబ్బు, శాస్త్ర పరిజ్ఞానం మన దేశంలో లేకపోయినా.. తన తెగువతో ఫ్రాన్స్, రష్యాతోపాటు, యూరప్ దేశాలకి చెందిన శాస్త్రవేత్తలతో నెరిపిన సంబంధాలు, వాళ్లని ఒప్పించి అక్కడి సాంకేతికతని తీసుకురావడం, అమెరికా నాసా నేపథ్యం, అబ్దుల్ కలామ్తో అనుబంధం తదితర సన్నివేశాలు ప్రథమార్ధంలో చక్కటి వినోదాన్ని పంచుతాయి. దేశం కోసం అన్ని త్యాగాలు చేసిన నారాయణన్ ఒక్కసారిగా గూఢచర్యం కేసులో ఇరుక్కోవడం కథలో ఓ పెద్ద మలుపు. ఆ క్రమంలో ఆయన, ఆయన కుటుంబం పడిన మానసిక సంఘర్షణను ద్వితీయార్ధంలో చూపించారు. ఆ సన్నివేశాలు ప్రేక్షకులకు చక్కటి భావోద్వేగాల్ని పంచుతాయి. దేశ ప్రజలందరి తరఫున అంటూ సూర్య పతాక సన్నివేశాల్లో చేసిన పని చప్పట్లు కొట్టిస్తుంది. మొత్తంగా చెప్పాల్సిన ఈ కథని అంతే ప్రభావితంగా చెప్పారు మాధవన్.

ఎవరెలా చేశారంటే: నంబి నారాయణన్ యుక్త వయసులో ఉన్నప్పట్నుంచి ఆయన వృద్ధాప్యం వరకు సాగే కథ ఇది. సవాల్తో కూడిన ఆ పాత్రకి తగ్గట్టుగా తన ఆహార్యాన్ని సహజంగా ఉండేలా మార్చుకుంటూ మాధవన్ నటించారు. పొట్ట పెంచడం, పంటి వరస మార్చుకోవడం, నంబి నారాయణన్లాగే తెల్ల జుట్టు, గడ్డంతో మారిపోవడం వరకు సహజంగానే మారిపోయి నటించారు మాధవన్. ఎక్కడా ప్రోస్థటిక్ మేకప్ వాడలేదు. ఇతర నటులు కూడా అదే తరహాలో కనిపిస్తారు. అబ్దుల్ కలామ్గా గుల్షన్ గ్రోవర్ కనిపిస్తారు. పాత్రలకి తగ్గ నటుల్ని ఎంపిక చేసుకున్నారు మాధవన్. నంబి నారాయణన్ని ఇంటర్వ్యూ చేసే నటులుగా హిందీలో షారుఖ్, దక్షిణాదిలో సూర్య కనిపిస్తారు. సూర్య పతాక సన్నివేశాల్లో సినిమాపై చక్కటి ప్రభావం చూపించారు. సాంకేతికంగా సినిమా ఉన్నతంగా ఉంది. మాధవన్కి దర్శకుడిగా ఇదే తొలి చిత్రం.కొన్ని చోట్ల సన్నివేశాలు కాస్త నెమ్మది అనిపిస్తాయి తప్ప ఎక్కడా తడబాటు లేకుండా సినిమాని పక్కాగా తెరపైకి తీసుకొచ్చారు. ముఖ్యంగా ఆయన రచనలోనే బలం కనిపిస్తుంది. బేసిగ్గా భారతీయులు తమ భార్యల్ని ప్రేమగా చూసుకుంటారు. అందుకే దేశంలో అంత జనాభా?, సైంటిస్టు ఓ వింతైన వ్యక్తులు. మావాళ్లకి ప్రయోగించిన రాకెట్ కిందపడితే ఎలా ఫీల్ అవ్వాలో తెలుసేమో కానీ, మనిషి పడితే ఎలా ఫీల్ అవ్వాలో తెలియదేమో లాంటి అర్థం వచ్చే సంభాషణలు ఆకట్టుకుంటాయి. సంగీతం, కూర్పు చక్కగా అమరాయి. నిర్మాణ విలువలు ఉన్నతంగా ఉన్నాయి. పలు దేశాలతో ముడిపడిన ఈ కథని అంతే పక్కాగా తెరపై చూపించారు. ఒక సైంటిస్ట్ జీవితం కాబట్టి కథానాయకుడి పాత్రని సగటు సిని మాల తరహాలో హీరోయిక్గా, డ్రమటిక్గా చూపించలేకపోయారు మాధవన్. అది సామాన్య ప్రేక్షకులకి రుచించని విషయమే కానీ, ఇలాంటి కథని ఇలా తీయడమే ఉత్తమం అనిపిస్తుంది.











బలాలు

+ కథలో మలుపులు

+ మాధవన్ నటన

+ ద్వితీయార్ధంలో భావోద్వేగాలు

+ పతాక సన్నివేశాలు

బలహీనతలు

- ప్రథమార్ధంలో నెమ్మదైన సన్నివేశాలు

చివరిగా: రాకెట్రీ.. ఓ నిజాయతీ ప్రయత్నం



ది వారియర్



ధర్మచక్రం



కళ్యాణ్‌రామ్



కొండవీడు



కృతిశెట్టి



లావణ్య త్రిపాఠి



సాయికుమార్



శ్వేతా అవస్థీ

www.suryaa.com cinema@suryaa.com

సినిమా ప్రత్యేక అనుబంధం

సూర్య చిత్ర

ENTERTAINMENT UNLIMITED



మౌనీరాయ్